శ్రీవరసిద్ధునికి బంగారు వీబూది పట్టీ విరాళం

కాణిపాకం, జూలై 10 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారికి ఓ భక్తుడు సుమారు 14 లక్షలు రూపాయలు విలువగల బంగారు వీభూది పట్టీని గురువారం విరాళంగా అందజేశారు. ఈమేరకు అమెరికాకు చెందిన ప్రవాసాంధ్రుడు చంద్రశేఖర్ అనే భక్తుడు సుమారు 140 గ్రాముల బంగారుతో 14 లక్షలు రూపాయలు వెచ్చించి ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు వీభూది పట్టీని స్వామివారికి విరాళంగా అందజేశారు. ఈపట్టీని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్ రంగస్వామి టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

కన్నులపండువగా శ్రీచెంగాళమ్మకు కలశాభిషేకం

సూళ్లూరుపేట, జులై 10 ప్రభాతవార్త ఆషాఢ గురుపౌర్ణమిని పురస్కరించుకుని శ్రీచెంగాళమ్మ దేవస్థానంలో అమ్మవారికి 108 కలశాల పవిత్ర జలంతో గురువారం కన్నులపండువగా కలశాభిషేకం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మణ్ణి ఉత్సవ విగ్రహానికి కలశాభిషేకం చేశారు. యాగమండపంలో మహాచండీయాగం మంత్రోచ్చరణలతో నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతితో యాగాన్ని ముగించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, కోమలి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పెంచలకోన దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ తానంకి నానాజీ, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పి.మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ పర్యటన ఎఫెక్ట్

- వైకాపా నాయకులపై 3 కేసులు నమోదు

చిత్తూరు, జులై 10 ప్రభాతవార్త: బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో తోతాపురి మామిడి రైతును పరామర్శించడానికి వచ్చిన మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్ పర్యటనలో పోలీసులు విధించిన షరతులు ఉల్లంఘించారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్‌తో పాటు మరికొంత మంది వైకాపా నాయకులపై బంగారుపాళ్యం పోలీసులు కేసు నమోదు చేశారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యం పర్యటన ముగించుకుని తిరిగి వెళ్ళిన అనతరం బంగారుపాళ్యం పోలీసులు రంగంలోకి దిగి వైకాపా నాయకులు, కార్యకర్తలపై మూడు వేరువేరు కేసులు నమోదు చేశారు. పోలీసులు ఇచ్చిన అనుమతులను ఉల్లంఘించి వైఎస్ జగన్ పర్యటనకు భారీ జన సమీకరణ చేశారని వైఎస్ జగన్ పర్యటన నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే, పూతలపట్టు వైకాపా సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్‌తో పాటు మండల వైకాపా అధ్యక్షులు పాలేరు రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, జిల్లా మిధున్ యువసేన అధ్యక్షులు కిషోర్‌కుమార్‌రెడ్డి, మండల వైకాపా యూత్ అధ్యక్షులు గజేంద్రలతో మరికొంతమంది వైకాపా నాయకులు, కార్యకర్తలపై ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేశారు. అలాగే వైఎస్ జగన్ కాన్వాయ్ ఎదుట బంగారుపాళ్యం మండలం తిమ్మోజిపల్లి గ్రామ సమీపంలో తుంబపాళ్యం రైతు దేవేంద్ర తన మామిడి పంటను ఐదు ట్రాక్టర్లపై తీసుకువచ్చి రోడ్డుపై పారవేసి ట్రాక్టర్లతో త్రొక్కించేశారని అతనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఐదు మంది ట్రాక్టర్ డ్రైవర్లపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే వైఎస్ జగన్ మార్కెట్ యార్డులో ప్రసంగిస్తున్న సమయంలో ఓ పత్రికా ఫోటోగ్రాఫర్‌పై కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై దాడి చేసి గాయపరిచారని ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గరుడునిపై వాయతేనుడు

గురుపౌర్ణమిన గోవిందనామంతో పులకింత



తిరుమల, జూలై 10 ప్రభాతవార్తప్రతినిధి: పవిత్రమైన గురుపౌర్ణమి రోజు గురువారం రాత్రి పున్నమి వెలుగుల్లో మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాధవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, కేంద్రమంత్రి బండి సంజయ్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, విఎస్ఓలు వెంకటరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

కమనీయం కోదండరాముడి కళ్యాణం

తవణంపల్లె, జూలై 10 ప్రభాతవార్త: మండలంలోని టి.పుత్తూరు గ్రామం శ్రీకోదండరాముల వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. గళ్ళావాళ్ళపూరుకు చెందిన రామచంద్రనాయుడు, హైదరాబాద్‌కు చెందిన ఎన్.భాస్కర్‌రెడ్డిలు ఉభయదారులుగా వ్యవహరించారు. వీరు వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో అర్చకులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకపూజలు చేశారు. అలాగే ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీసీతా రాముల ఉత్సవ మూర్తులను వుంచి శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం చిత్తూరుకు చెందిన సుధాకర్‌పిళ్ళె ఉభయదారులుగా తిరుమంజనం, చెన్నైకు చెందిన పిఎన్.మురళీరెడ్డి ఉభయదారులుగా పాలాభిషేకం సాయంత్రం కృష్ణాపురం జింకల శ్రీరాములురెడ్డి ఉభయదారులుగా ఊంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు.

వాడ వాడల్లో గురుపౌర్ణమి పూజలు

దక్షిణామూర్తికి విశేష అలంకారాలు, హాజరైన భక్త జనసందోహం

శ్రీకాళహస్తి, జూలై 10 ప్రభాతవార్త గురుపౌర్ణమి సందర్భంగా గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లోని సాయిబాబా ఆలయాల్లోనూ, శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కళ కళ లాడాయి. దేవుళ్ళకు విశేష పూజలు, అభిషేకాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా వెలసిన గురుదక్షిణామూర్తికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్‌బొప్పన ఝాన్సి లక్ష్మీబాయి, డైరెక్టర్ సీమల పాల్గొన్నారు. దక్షిణామూర్తి పూజలు, అభిషేకాలకు రూ.300 టిక్కెట్లను కొనుగోలు చేసి పాల్గొన్నారు. అలాగే స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. కాగా పట్టణంలోని కర్నాల వీధిలో వెలసిన సాయిబాబా ఆలయంలో వెలసిన బాబాకు విశేషాలంకారాలు, అలంకారాలు నిర్వహించారు. నిర్వాహకులు జూలుగంటి గోపి భక్తులకు చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. కాగా శ్రీరామ్‌నగర్‌కాలనీలో వెలసిన పుట్టపర్తి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా పూజలు, భజనలు నిర్వహించారు.

గరుడ వాహనంపై కల్యాణ వెంకన్న



చంద్రగిరి, జూలై 10 ప్రభాతవార్త: శ్రీ మహావిష్ణువు నిత్య వాహనమైన గరుడ వాహనంపై గురువారం కల్యాణ వెంకన్న ఊరేగుతూ భక్తులకు దర్శనమి చ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో గురు పౌర్ణమిని పురస్కరించుకుని గరుడవాహన సేవ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు స్వామివారి ఉత్సవ మూర్తిని మండపానికి తీసుకువచ్చి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి గరుడవాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ పండు వెన్నెలలో దేవదేవుడు ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ షిరిడీ సాయిబాబాకు పాలాభిషేకం

పుత్తూరు రూరల్, జూలై 10 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం టీబీ రోడ్డులో వెలసిన శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా బాబాకు పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా అవునువాయితీగా ఆషాడమాసంలో పాలాభిషేకం నిర్వహిస్తున్నట్టు శ్రీ షిరిడీ సాయి బాబా నిత్య అన్నదాన సాంఘిక సేవా సమాజం వారు తెలిపారు. భక్తుల స్వహస్తాలతో స్వామివారికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషే కాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయంలో ఉన్న సాయి బాబా పాలరాతి విగ్రహానికి కూడా ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి బాబాను పుష్పాలతో వివిధ రకాల విద్యుత్ దీపాలంకరణతో సుందరంగాఅలంకరించి మంగళ వాయిద్యాలు నడుమ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లు ఏర్పాటుచేశారు.

హత్యాయత్నం కేసులో ఏడుగురు అరెస్టు

విఎం పల్లిలో పోలీసుకవాతు

తొట్టంబేడు, జూలై 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈ నెల 6న జరిగిన దౌర్జన్యకరసంఘటనలో ఏడుగురిని అరెస్టు చేసినట్లు గురువారం టూటౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి వివరించారు. 6వ తేది రాత్రి మున్సిపల్ కార్యాలయానికి సమీపంలోని తొట్టంబేడు సబ్‌రిజిస్టర్ వారి కార్యాలయం వద్ద మంచినీళ్ళ గుంట కు చెందిన యువకులు విఎంపల్లికి చెందిన యువకులు ఘర్షణ పడ్డారు. దాడిలో గాయపడిన మంచినీళ్ళ గుంటకు చెందిన యువకులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వెళ్ళగా వారిపై మళ్ళీ దాడి చేసిన వారే దాడికి పాల్పడ్డారని ఆసుపత్రి ఆవరణలో భయానక వాతావరణం సృష్టించినట్టు బాధితులు పిర్యాదు చేసారు. ఈ సంఘటనలో మంచినీళ్ళ గుంటకు చెందిన ఇద్దరు రక్తగాయాలకు గురికాగా మరొకరు తీవ్ర వాపుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరినట్లు వివరించారు. మంచినీళ్ళ గుంటకు చెందిన ధనూష్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు విఎంపల్లికి చెందిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు. ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో శ్రీకాళహస్తి ఎస్‌డిపిఓ నరసింహామూర్తి పర్యవేక్షణలో తాను తన బృందం శ్రీకాళహస్తి పట్టణంలోని గోపాలవనం వద్ద ఏడుగురిని అరెస్టు చేసినట్లు వివరించారు. వారిని కోర్టుకు హాజరు పరగా 14 రోజులు రిమాండ్ ప్రకటించినట్లు సిఐ వివరించారు. మిగిలిన వారి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సిఐ వివరించారు. అరెస్టు చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. విఎంపల్లికి చెందిన కే.భవాని శంకర్ అనే భాను(22), కయ్యూరి సాయి కిరణ్(24), చింతపూడి లీలాసాగర్ అనే సాగర్ (21), నక్క వాసు(25), చింతపూడి కళ్యాణ్(23), కూలి మునిరాజా అనే దిలీప్‌అనే పండు(20), ఒక బాలుడు ఉన్నారు అరెస్టు చేసినవారిలో ముగ్గురిపై ఇప్పటికే 2టౌన్ పోలీసు స్టేషన్‌లో పలు కొట్లాటల కేసులున్నాయని సిఐ నాగార్జున్‌రెడ్డి వివరించారు. ముందుజాగ్రత్తగా పోలీసులుమంచినీళ్ళ గుంట, విఎంపల్లిలో పోలీసు కవాతునిర్వహించినట్లు వివరించారు.

వైభవంగా చండీహోమం

తిరుపతి రవాణ, జూలై 10ప్రభాతవార్త: తిరుపతినగర గ్రామదేవత తాతయ్యగుంటగంగమ్మ ఆలయంలో గురువారం చండీహోమం అత్యంత వైబవంగా జరిగింది. గురుపౌర్ణమి సందర్భంగా చండీహోమంలో మహిళ భక్తులు పాల్గొన్నారు. హోమంలో పాల్గొన్న మహిళ భక్తులకు ఆలయ ఈఓ ఎ.జయకుమార్, అర్చకులు అమ్మవారి కుంకుమ, గాజులు, జాకెట్ అందజేశారు. అనంతరం గంగమ్మదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

జపాన్‌లో టోక్యో మ్యానుఫ్యాక్చరింగ్ ఎక్స్‌పోలో మెరిసిన శ్రీసిటీ

సత్యవేడు, జూలై 10 ప్రభాతవార్త: దేశంలోని పముఖ పారిశ్రామిక నగరం శ్రీసిటీ, జపాన్‌లోని టోక్యోలో జరిగిన మ్యానుఫ్యాక్చరింగ్ వరల్డ్-2025లో పాల్గొని ప్రపంచ స్థాయిలో ప్రధాన వ్యాపార గమ్యస్థానంగా తన ప్రాధాన్యతను చాటుకుంది. జూలై 9 నుంచి 11 వరకు జపాన్‌లోని మకుహారి మెస్సేలో జరిగే ఈ కార్యక్రమం ఆసియాలోనే అతి పెద్ద తయారీ వాణిజ్య ప్రదర్శన కాగా, 75,000 కంటే ఎక్కువ మంది పరిశ్రమ నిపుణులు ఇందులో పాల్గొంటారని అంచనా. ఆర్ఎక్స్ జపాన్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్(37 ఎడిషన్)లో ఐటీ సొల్యూషన్స్, మెకానికల్ డివైసెస్, సంకలిత తయారీ, సైబర్ సెక్యూరిటీ, స్మార్ట్ మెయింటెనెన్స్ తదితర విభాగాల పది ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. తయారీ రంగానికి ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా శ్రీసిటీ ఖ్యాతిని బలోపేతం చేస్తూ వివరణాత్మకంగా తయారు చేసిన మార్కెటింగ్ వీడియోలను శ్రీసిటీ మార్కెటింగ్ బృందం ఇందులో ప్రదర్శించింది. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, పరిశ్రమలు స్థాపించడం వల్లకలిగే వివిధ ప్రయోజనాలను శ్రీసిటీ మార్కెటింగ్ అధికారులు గోపికృష్ణ, కె.బాలాజీ, జపాన్ మాజ్ రాయబారి, శ్రీసిటీ సలహాదారు మసనోరి నకానో సందర్శకులకు వివరించారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దీనిపై స్పందిస్తూ ప్రపంచ వ్యాప్త పెట్టుబడి దారులకు, ముఖ్యంగా తమ జపనీస్ భాగస్వాములకు శ్రీసిటీ ప్రత్యేక బలాలు, పెట్టుబడి అవకాశాలను ప్రదర్శించడానికి ఈ ఈవెంట్ అత్యంత విలువైన వేదికగా ఆయన అభివర్ణించారు.

కాణిపాకంలో వైభవంగా శాకాంబరి అలంకారం



కాణిపాకం, జూలై 21 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఆషాడ పౌర్ణమి సందర్భంగా గురువారం శాకాంబరి అలంకారంను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కాణిపాకంలో 2022 నుండి ఆషాడపౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకారంను దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాయలలో నిర్వహిస్తున్నారు. ఈఏడాది మణికంఠేశ్వరాలయంతో పాటు ప్రధాన ఆలయంలో కూడా శాకాంబరి అలంకారంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ప్రధాన ఆలయంలోని అంత్రాలయం, అర్ధమండపం, బంగారు ధ్వజస్థంభం, అద్దాల మండపంలను వివిధ రకాల కూరగాయలు పండ్లుతో సర్వాంగ సుందర ంగా అలంకరించారు అలాగే మణికంఠేశ్వరాలయంలోని శ్రీమరగదాంభిగా దేవి, దుర్గాదేవి అమ్మవార్లతో పాటు ఆలయ మండపాలను వివిధరకాల కూరగాయలు, పండ్లుతో శాకాంబరి అలంకారంను నిర్వహించారు. ఇందుకోసం భక్తులు ఉచితంగా కూరగాయాలు సమర్పించాలన్న దేవస్థానం విజ్ఞప్తితో పలమనేరు, కర్నాటక రాష్ట్రం వడ్డేపల్లె, కోలారు, ముళబాగళ్, బెంగుళూరు, తమిళనాడు రాష్ట్రం హొసూరు ప్రాంతాలలోని కూరగాయల మార్కెట్ యజమానుల నుండి విరాళంగా అందజేసిన వివిధ రకాల కూరగాయలు, పండ్లు, కరివేపాకులతో ప్రధాన ఆలయాన్ని, శ్రీమరగదాంభిగా దేవి, దుర్గాదేవి అమ్మవార్లను సరా ్వంగ సుందరంగా అలంకరించారు. ఆలయంలో గురువారం వేకువ జామున ఆలయంలో అర్చకులు శ్రీమరగదాంభిగా దేవి, దుర్గాదేవి అమ్మవార్లకు అర్చకులు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రసాల సమర్పణ

శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వ రాలయంలో నిర్వహించిన శాకాంబరి అలంకారం సందర్భంగా దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ కె.పెంచల కిషోర్, అధికారులు కలసి ప్రధాన ఆలయం నుండి పట్టువస్త్రాలను ఊరేగింపుగా మణికంఠేశ్వరాలయంకు తీసుకువెళ్ళి సమర్పించారు.

సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు !

సెప్టెంబర్ 24నుండి వాహనసేవలు - టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి

తిరుమల, జూలై 10ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24వతేదీ నుండి మొదలుకానున్నాయి. తొమ్మిదిరోజులు జరిగే ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 24నుండి అక్టోబర్ 2వరకు అంగరంగవైభవంగా జరిపించేందుకు ప్రణాళికలు స్దిదం చేసుకుంటున్నారు. సాధారణంగా అధికమాసం వస్తే రెండుదఫాలు (సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్‌మాసంలో, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ మాసంలో)నిర్వహించడం ఆనవాయితీ) ఈ ఏడాది ఒకేబ్రహ్మోత్సవమ్ జరుగుతుంది. భగవంతుని వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు, వాహనాల పార్కింగ్, గ్యాలరీల్లో సదుపాయాలుపై టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్ని విభాగాల అధికారులతో గురువారం సమావేశమయ్యారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు చేశారు. సామాన్య భక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు పూర్తిగా సర్వదర్శనమే. సెప్టెంబర్ 24వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు 23వతేదీ సాయంత్రం అంకురార్పణం, 24న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 24న ధ్వజారోహణం, పెద్దశేషవాహనం , 25న చిన్నశేష వాహనం ,హంస వాహనం , 26న సిం హవాహనం , ముత్యపుపందిరివాహనం, 27న కల్పవృక్షవాహనం , సర్వభూపాలవాహనం, 28న మోహనీఅవతారం, గరుడవాహనం, 29న హనుమంత వాహనం, సాయంత్రం ,స్వర్ణరథం ,రాత్రి గజవాహనం ,30న సూర్యప్రభవాహనం, చంద్రప్రభ వాహనం , అక్టోబర్ 1న రథోత్సవం, అశ్వవాహనం ,2న పల్లకీ ఉత్సవం, చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

పరమహంస యోగానందలో గురుపూర్ణిమ వేడుకలు

శాంతిపురం, జూలై10 ప్రభాతవార్త స్థానిక శ్రీ పరమహంస యోగానంద పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈందర్భంగా అక్షరాభ్యాసన, పిల్లలచే తల్లిదండ్రులకు పాదపూజ జరిపారు. హెచ్ఎం ఆజాద్ హుసేన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం పిటిఎం సమావేశం నిర్వహించి తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పిటిఎం ఆత్మీయ సమావేశాలకు మంచి స్పందన

వి.కోట, జూలై 10 ప్రభాతవార్త మండలంలో గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జరిపిన పేరెంట్స్ టీచర్స్ మీట్ సమావేశాలకు మంచి స్పందన లభించింది. జూనియర్ కాలేజ్‌లో ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం జరగ్గా సిఐ సోమశేఖర్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్ హాజరయ్యారు. సిఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై దృష్టి సారించి సోషియల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. బాలుర, బాలికల హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరన్ హాజరై సమావేశం ప్రాధాన్యతను వివరించారు. తల్లిదండ్రుల సలహాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్ధగిరిలో వైభవంగా ఆషాడ పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె, జూలై 10 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అరగొండ అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం ఆషాడ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. పౌర్ణమి సందర్భంగా ఆలయ ఈఓ టి.హనుమంతురావు ఆధ్వర్యంలో ఈవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అర్చకులు ఉదయం 11 గంటలకు ఆలయ మండపంలో సుదర్శనహోమం, ఆకుపూజ, వడమాలసేవ, మధ్యాహ్నం సహస్రనామార్చన, ఆకుపూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే రాత్రి స్వామివారికి ప్రాకారోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అలంకరించిన స్వామివారిని ప్రత్యేక పల్లకిపై వుంచి ఆలయం, సంజీవరాయని పుష్కరిని చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.

ద్వారకామాయిని తలపించిన చౌడేపల్లి

-పట్టువస్త్రాలు సమర్పించిన ఎస్కేఆర్ దంపతులు

చౌడేపల్లి, జూలై 10 ప్రభాతవార్త స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో ఆదివారం జరిగిన గురు పౌర్ణమి వేడుకలు మహారాష్ట్రలోని ద్వారకామాయి(షిర్డీ)ని తలపించాయి. ఉదయాన్నే కాకడ హారతితో మొదలై రాత్రి శేజ హారతి వరకు ఆలయంలో భక్తులు కిక్కిరిసి పోయారు. భక్తులు ఇళ్ళ నుంచి తెచ్చుకొన్న పాలతో బాబాను అభిషేకించిన తీరు అందరినీ మైమరిపించింది. వెండి సింహాసనంతో అలంకరణ జరిగిన తర్వాత భక్తులు పాదాలను తాకి తన్మయత్వాన్ని పొందారు. బోయకొండ మాజీ ఛైర్మన్, సాయిబాబా విగ్రహదాత ఎస్కే రమణారెడ్డి, రతీదేవి, రాజశేఖర్‌రెడ్డి, స్నేహారెడ్డి, హరిరుద్రాంశరెడ్డిల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్కేఆర్ ఆయన కుటుంబ సభ్యులతో స్వామివారికి తీసుకొచ్చారు. సాయంత్రం షిర్డీసాయిబాబాను పట్టణంలో ఊరేగించారు. గురుపౌర్ణమి సందర్భంగా దాత ఎస్కేఆర్ ఆదేశాల మేరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు ఎస్కేఆర్ దంపతులను దుశ్శాలవాలతో సన్మానించారు. షిర్డీసాయిబాబా కమిటీ సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయల ఆత్మీయ సమ్మేళనం

చౌడేపల్లి, జూలై 10 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస ్ఐ నాగేశ్వరరారు. చౌడేపల్లి ఉన్నతపాఠశాలలో తహ శీల్దార్ పార్వతి, మేకలచిన్నేపల్లి, కాటిపేరి, చారా ల, పరికిదొన, ఎ.కొత్తకోట, పుదిపట్ల, దాదేపల్లి ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో ఎంపిడిఓ లీలామాధవి, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రభుత్వం విద్య పట్ల చూపుతున్న ఆసక్తి, ప్రభుత్వ బడుల్లో వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆటపాటలతో సంతోషంగా గడిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రోత్సా హకాలం దించారు. సహపంక్తిభోజనాలుచేసారు. ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వృద్ధుడు మృతి

చౌడేపల్లి, జూలై 10 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మృద్దుడు మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లికి చెందిన అగిస్తప్ప(65)ఈనెల 12న చౌడేపల్లిలో తన పనులు ముగించుకొని తన టూవీలర్‌పై సొంతింటికి తిరుగుముఖం పట్టాడు. చౌడేపల్లి-తిరుపతి ప్రధాన రహదారిలో ఆమినిగుంట వద్దగల పందిళ్ళపల్లి మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్నది. ఈప్రమాదంలో వృద్దుడి తల, శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని మదనపల్లి అటు నుంచి తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న అగిస్తప్ప మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుమారుడు రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

విద్యతోనే ఉన్నత స్థితి

- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

బంగారుపాళ్యం, జులై 10 ప్రభాతవార్త: చదువు ను నమ్ముకున్న వ్యక్తి ఏనాడు అధైర్యపడడని, విద్యతోనే ఉన్నత స్థితికి చేరుకోవచ్చునని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. గురువారం కీరమంద జడ్పీ ఉన్నత పాఠశాల, బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మెగా తల్లిదండ్రుల సమావేశంను ఉపాధ్యాయ బృందం నిర్వహించింది. ఈ సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌తో కలిసి ఎంపీ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డొక్కా సీతమ్మ పథకం కింద విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి ఉచితంగా యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, ఇతర విద్యా సామాగ్రి అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం ఏటా 15 వేల రూపాయలు చెల్లిస్తోందని వివరించారు. అనంతరం బంగారుపాళ్యం పివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మెగా పేరెంట్స్ సమావేశంలో ఎమ్మెల్యే, ఎంపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌పి జయప్రకాష్, చిత్తూరు పార్లమెంటు టిడిపి కార్యదర్శి కోదండయాదవ్, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌పి ధరణి, జనార్దన్‌గౌడు, పలువురు ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులకు భయపడేది

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్

బంగారుపాళ్యం, జులై 10 ప్రభాతవార్త: తమపై తప్పుడు కేసులు బనాయిస్తే భయపడేది లేదని పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే, వైకాపా సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం మాజీ జడ్పీ ఛైర్మన్ ఎంబి కుమార్ రాజా నివాసంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మామిడికి కనీస ధర లేనందు వల్ల రైతులు స్వచ్ఛంధంగా రహదారిపై కాయలను పారబోశారని గుర్తు చేశారు. అయితే పోలీసులు తమ ఇష్టానుసారంగా కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమన్నారు. వైఎస్ జగన్ పర్యటనకు అధిక సంఖ్యలో రైతులు, కార్యకర్తలు స్వచ్ఛంధంగా వచ్చారని, వచ్చిన వారెవ్వరికి కనీకం వాటర్ ప్యాకెట్లు సైతం ఇవ్వలేదన్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా మాట్లాడుతూ బంగారుపాళ్యంను దండుపాళెంగా ఎల్లో మీడియా వర్ణించడం మంచిదికాదన్నారు. మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైకాపా పాలనలో మామిడి ధరల నిర్ణయం నందు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళేవారన్నారు. కానీ కూటమి పాలనలో పల్ప్ మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యాల చేత టిడిపి నాయకులు లాలుచీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, వైకాపా నాయకులు గజేంద్ర, కిషోర్‌కుమార్‌రెడ్డి, కామరాజు, కృష్ణమూర్తి, పరదేశి, ప్రకాష్‌రెడ్డి, గోవిందస్వామి, పాలాక్షిరెడ్డి, మంజునాథ్, మహేంద్రపాల్గొన్నారు.

తల్లిదండ్రులే విద్యార్థులకు మొదటి గురువులు

సోమల, జూలై 10, ప్రభాతవార్త విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పడంలో తల్లిదండ్రులు మొదటి గురువులని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్ అన్నారు. సోమల జూనియర్ కళాశాలలో గురువారం పేరెంట్స్ స్ టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా చేసిన కళాశా ల స్థల దాత రెడ్డి భాస్కర్ గుప్త మాట్లాడుతూ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తుందని అన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కొల్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం మరువలేనిది అని అన్నారు. ఎస్సై శివ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుమందులకు బానిస కారాదని హితవు పలికారు.

కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో కోడిగ్ కోర్సు ప్రారంభం

- కెఇసి వైస్ ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్

కుప్పం, జూలై 10 ప్రభాతవార్త కుప్పం నర్సింగ్ కాలేజ్‌లో మెడికల్ కోడిగ్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ తెలిపారు. ఈకోర్సు కోసం థర్మెట్ ఎడ్యుకేర్ ప్రై.లిమిటెడ్ సంస్థ ప్రతినిధి భరత్ ఆంటోనితో బుధవారం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపార్లు.ఆయన మాట్లాడుతూ కోడిగ్ కోర్సు యొక్క ప్రయోజనాల గురించి వివరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోసెఫ్ విమల పాల్గొన్నారు.

కోర్టు రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం

కుప్పంరూరల్ , జూలై 10 ప్రభాతవార్త కుప్పం పట్టణం కోర్టు రోడ్డులో గురువారం తెదేపా మైనార్టీ విభాగం సీనియర్ నాయకుడు అస్లం ఖాన్ అధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎవిఆర్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

కుప్పంరూరల్, జూలై 10 ప్రభాతవార్త

మండలంలోని చెక్కునత్తం పంచాయతీ కూసూరు అటవీ ప్రాంతంలో వెలసిన పెరిపల్లం శ్రీ బాల సుబ్రమణ్యస్వామి ఆడికృతిక ఉత్సవాల ప్రచార గోడ పత్రికలను గురువారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, నేతలు ఆవిష్కరించారు. ఈనెల 20వతేది ఆడికృత్తిక కావడుల చెల్లింపు, జాతర జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. నేతలు చెక్కునత్తం మణి, కనకరాజు, దేవేంద్ర, మునిరత్నం, సుందర్, నాగవేలు, తిమ్మప్ప, వెంకటాచలం పాల్గొన్నారు.

శివాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

వెదురుకుప్పం, జూలై 10 ప్రభాతవార్త : శివాలయంలో గురుపౌర్ణమి పురష్కరించుకుని చవటగుంట ఆవుదేవర నందీశ్వర ఆలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో చలువ పందిరిలు వేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేపట్టారు. సాయంత్రం గోపూజ, అఖండ దీపం వెలిగించి, అనంతరం నందీశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించారు. మేళతాళములతో శివనామస్మరణలతో పౌర్ణమి పూజలు చేపట్టారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యే క పూజలు పురోహితులు టంగుటూరి రవిశర్మ ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంకు ఉభయ దాతలుగా బోడ్డి రెడ్డి రామచంద్రా రెడ్డి మరియు ఆళ్ళమడుగు గ్రామస్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణా రెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిమిట్టలో నగర సంకీర్తన

శ్రీరంగరాజపురం, జులై 10 ప్రభాతవార్త: మండలంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను వాడ వాడల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆచల పరిపూర్ణ సిద్ధ సమాధి యోగధాన్యులు కొత్తపల్లిమిట్టలో కీర్తనలు పాడుతూ నగర సంకీర్తన చేశారు. డిఆర్‌పురం నందనవనంలో తిరుపతి హరేరామ హరే కృష్ణ హరిప్రభువులు ఉదయం గురుపౌర్ణమి పూజలు నిర్వహించారు. అలాగే పల్లేరు కాయకోనలో ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణిమ పూజ నిర్వహించారు. సిద్ధ సమాధి యోగ ఆచార్యులు రఘుపతి గురూజీ అరిమాకులపల్లిలో సత్సంగం నిర్వహించి గురుపౌర్ణిమ విశిష్టత ధ్యానులకు తెలియజేశారు.

ఇంటింటికి తిరిగిన ఎంపీ, ఎమ్మెల్యేలు

శ్రీరంగరాజపురం, జులై 10 ప్రభాతవార్త: శ్రీరంగరాజపురం కటికపల్లి గ్రామంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌లు గురువారం ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. కటికపల్లి గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరై ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. వీరు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడానికి సిఎం నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల దేశం అధ్యక్షుడు గంధమనేని జయశంకర్‌నాయుడు, జిల్లా నాయకులు గంధమనేని రాజశేఖర్‌నాయుడు, ఉపాధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, నాయకులు కుమార్, సిద్ధయ్యశెట్టి, కెఎం రవి, గండయ్య, వేమననాయుడు, పైనేని మురళీ, బోడపాటి బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైకాపా ప్రచార కార్యదర్శిగా యశోదరెడ్డి

పెనుమూరు, జులై 10 ప్రభాతవార్త: జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార ప్రధాన కార్యదర్శిగా పెనుమూరు మండలం శాతంబాకం ఎంపిటిసీ కామసాని యశోదరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా యశోదారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వైకాపా పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని, కార్యకర్తలకు అందుబాటులో వుండి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి సహకారం అందించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఉమ్మడి జిల్లా వైకాపా అధ్యక్షులు బి.కరుణాకర్‌రెడ్డి, జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ కృపాలక్ష్మీలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలి

- మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు

కుప్పం, జూలై 10 ప్రభాతవార్త విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు సూచించారు. గురువారం కుప్పం పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన పిటిఎం సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి తగు చర్యలు చేపడుతోందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. టివి, మొబైల్ ఫోన్లకు పిల్లలు అలవాటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా వివిధ పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఛైర్ పర్సన్ శాంత నాగరాజ్, ప్రిన్సిపాల్ దమయంతి, ప్రియ, కెజెసి ప్రిన్సిపాల్ సుప్రియ, లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా ప్రమోద్ ఎన్నిక

కుప్పంరూరల్, జూలై 10 ప్రభాతవార్త కుప్పం ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుడిగా మంజునాథ షాపింగ్ మాల్ అధినేత ప్రమోద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఆర్యవైశ్య సంఘ నేతలు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కృష్ణమూర్తి, సభ్యులుగా రాజేష్, విశ్వనాథ్, నందమోహన్, హరీష్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్ యక్షుడు ప్రమోద్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారంకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. అనంతరం నూతన కమిటీని ఘనంగా సత్కరించారు.

సిఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

శాంతిపురం, జూలై 10 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం కుప్పం - పలమనేరు జాతీయ రహదారి నుంచి ఎంకెపురం మీదుగా కర్ణాటక సరిహద్దు వరకు 5.6 కి.మీ.మేర 1.70కోట్ల నిధులతో నూతన తారు రోడ్డు నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, రమేష్, జయరాంరెడ్డి, మంజునాధరెడ్డి, గోవిందరాజులు, రాజారెడ్డి, చంద్ర, మునిరెడ్డి,గోపాల్, బాలు పాల్గొన్నారు.

ఘనంగా పేరెంట్స్ టీచర్స్ మీట్ సమావేశాలు

శాంతిపురం, జూలై 10 ప్రభాతవార్త ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్‌మీట్ సమావేశాలను ఘనంగా నిర్వహించారు. రాళ్లబూదుగూరు జడ్పీ హైస్కూల్‌లో ఎంపిడిఒ కుమార్ కార్యక్రమంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరీగోడ,త్రాగునీటి బోరు వసతి కల్పించాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. పిసి ఛైర్మన్, నేతలు జయరాజు, కుమార్, ఎంఆర్ నారాయణ పాల్గొన్నారు. అలాగే ఎపి మోడల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంకు మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, తహశీల్దార్ శివయ్య, ఎస్సై నరేష్, నేతలు నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయంలో వ్యాసమహర్షికి ప్రత్యేకపూజలు

కాణిపాకం, జూలై 21 ప్రభాతవార్త: వ్యాస మహర్షి జన్మదినం గురుపౌర్ణమి(వ్యాసపౌర్ణమి) సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయంలో గురువారం వ్యాసమహర్షికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధాన ఆలయంలో అలంకార మండపంలో వ్యాసమహర్షి చిత్రపటాన్ని వుంచి వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకులు ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ధనుంజయ, అర్చకులు, వేదపండితులు పాల్గొనా ్నరు.

విద్యారంగం బలోపేతానికి సిఎంచంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, జూలై 10 ప్రభాతవార్త రాష్ట్రంలో విద్యా రంగం బలోపేతానికి సిఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. గురువారం గరిగచీనేపల్లి హైస్కూల్‌లో మెగా పేరెంట్స్‌మీట్ 2.0 కార్యక్రమంకు ఆయన హాజరై ప్రసంగించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాంటే విద్యతోనే సాధ్యమని మంత్రి లోకేష్ ఆలోచించి విద్యాశాఖలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. 2025-26విద్యాసంవత్సరంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు మొక్కలు నాటడం శుభపరిణామమన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలతో విద్యార్థుల చదువుల్లో పురోగతి సాధ్యమవుతుందన్నారు. అనంతరం షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్య క్షుడు ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపిపి సాంబశివం, ఎంఇఒ శ్రీదేవి, హెచ్ఎం అమరజ్యోతి, నేతలు ఎవి రవి,డీలర్‌వెంకటేష్, బగ్గిడి వెంకటేష్, ఖాదర్‌వలీ,కదిరప్ప, జనసేననరేష్, బిజెపి తులసినాథ్, పాల్గొన్నారు.

కుప్పం ఉర్దూ స్కూల్‌లో : స్థానిక ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో పిటిఎం సమావేశంను పండగ వాతావరణంలో నిర్వహించారు. నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్, పిసి ఛైర్మన్ అల్లాబకష్, వైస్ ఛైర్మన్ రియాజ్‌లు హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని కెడిపల్లి జడ్పీ హైస్కూల్, మటార్లపల్లి, వరమనూరు పాఠశాలల్లో మెగా పిటిఎం సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నేతలు మహేంద్ర, బాలాజీ పాల్గొన్నారు.

మార్గదర్శకులతో బంగారు కుటుంబాలకు మహర్ధశ : చల్లా బాబు

చౌడేపల్లి, జూలై 10 ప్రభాతవార్త మార్గదర్శులతో బంగారు కుటుంబాలకు మహర్ధశ పట్టనున్నదని పుంగనూరు నియోజకవర్గ తేదేపా ఇన్‌ఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పరిపాలనా భవనంలో ద్వామా పిడి రవి అధ్యక్షతన స్వర్ణాంధ్రప్రదేశ్ 2047లో భాగంగా పి4కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం జరిగింది. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుచూపున్న వ్యక్తిగా ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. పి4 కార్యక్రమంలో బంగారుకుటుంబాల(పేదల)ను మార్గదర్శకులు దత్తత తీసుకొని వారిని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రణాళికలు వేస్తారన్నారు. మండలంలోని రాజులూరు సుదర్శనరాజు, తేదేపా నాయకుడు ఎర్రగంగనపల్లి లక్ష్మణరాజు(పతిరాజు), తేదేపా యువనేత మాదిరాజు ప్రదీప్‌రాజు, కొత్తపల్లి చిన్నపిల్లల వైద్యనిపుణుడు డాక్టర్ సురేంద్రబాబులు దత్తత తీసుకొనేందుకు ముందుకొచ్చారనీ, వారందరినీ ఆయన అభినందించారు. ే పుంగనూరు మున్సిఫల్ కమీషనర్ మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ పార్వతి, ఎంపిడిఒ లీలామాధవి, నియోజకవర్గంల

తిరుపతి డివిజన్

మహిళా డిగ్రీ కళాశాలలో వ్యాస జయంతి

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం వ్యాసజయంతి వేడుకలను తెలుగు శాఖ సారధ్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టరన బి.రాజశేఖర్ మాట్లాడుతూ గురువు స్థానం వ్యాసునికి ఎలా వచిందనే విషయాన్ని వివరించారు. ఐ క్యూ ఎపి కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి గ్రేబియల్ మాట్లాడుతూ వ్యాసుని రచనల గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలనే కాకుండా మన పురాణాలు,ఇతిహాసాలు గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ పి. కుమారి నీరజ వ్యాసుడు తన రచనల ద్వారా సమాజానికి చేసిన ప్రభోధనలను వివరిస్తూ అదే ఆయనకు గరువు స్థానం కల్పించిందన్నారు.

గురువును మించిన దైవం లేదు: కోలా ఆనంద్‌కుమార్

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త సమాజంలో మనిషిని తీర్చిదిద్దే మహాశక్తి గురువు అని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ అన్నారు. గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ఆయన శ్రీశుకబ్రహ్మశ్రమంలో పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామికి పాదపూజలు చేసారు. అలాగే ఆశ్రమ వ్యవస్థాపకులు విద్యాప్రకాశానంద పాలరాతి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. వ్యాసమహాముని పుట్టిన రోజు గురుదేవులు,పెద్దలు,ఉపాధ్యాయులను పూజించటం తన అదృష్టమన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సనాతన ధర్మాన్ని ప్రపంచ దేశాలకు అందించిన శుకబ్రహ్మశ్ర వ్యవస్థాకులు సదా మార్గదర్శకం అన్నారు. ఈ సందర్భంగా విద్యాస్వరూపానందగిరి స్వామికి పాదా పూజలు జరిపారు. ఆయన ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ కార్యక్రమాల్లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి గోపాల్,జిల్లా కార్యదర్శి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరిష్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ పార్టీ నాయకులు ఏడం కృష్ణయ్య, కోనేటి అయ్యప్ప, చందురాయల్,సిద్దు రాయుడు తదితరులుపాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు

శ్రీకాళహస్తి, జూలై 10 ప్రభాతవార్త మనిషి చెడు విషయాలకు,వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీకాళహస్తి ఎస్‌డిపిఓ నరసింహామూర్తి అన్నారు. గురువారం శ్రీకాళహస్తి కాసా గార్డెన్‌లోని బాలిగురుకులంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎస్‌డిపిఓ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేడు సమాజంలో అస్తవ్యస్త పరిస్థితి చోటు చేసుకుందన్నారు. కాబట్టి విద్యార్థినులు తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సంజీవ్‌కుమార్, టూ టౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి, ప్రిన్సిపల్ జయశ్రీ వైస్ ప్రిన్సిపల్ జ్యోతి,ఉపాధ్యాయులు కోటేశ్వరి, దేవకి, పేరెంట్స్ కమిటి చైర్మెన్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గురువుకు సన్మానం

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త గురుపౌర్ణమి సందర్భంగా గురువారం తమకు పాఠాలు నేర్పిన,అక్షరాలు దిద్దించిన గురువులకు బిజెపి నాయకులు పాదపూజలు చేసి సత్కరించారు. ఎందరికో దిశ దెశ నిర్దేశం చేసిన గురువులు నేడు వృద్ధాప్యంలో ఉన్నారని వారిని గుర్తించి సత్కరించటం తమ కర్తవ్యంగా భావించి పాదపూజలు నిర్వహించినట్లు వివరించారు.ఈ మేరకు తిరుపతి జల్లా మాజీ అధ్యక్షుడు బి.చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమలు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాలేటి వెంకటేశ్వరరావు భానుమతిలను పాద పూజలు జరిపి వారికి నూతన వస్త్రాలను బహుకరించారు

వాడ వాడల్లో అన్నదానాలు:

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని వాడ వాడల్లో గురువారం గురుపౌర్ణమి సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమాలను నిర్వహించారు. తేరువీధిలోని బస్ షెల్టర్ వద్ద జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 1994 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రబృందం అన్నదానం నిర్వహించారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వచ్చిన భక్తులు,యాత్రికులు,ప్రయాణీకులకు అన్నసంతర్పణ కార్యక్రమాలను నిర్వహించారు.కాగా తేరువీదిలో కైలాస్ గ్రాండ్‌లో చెర్లోపల్లికి చెందిన రాంబాబునాయుడు వేలాది మందికి అన్నసంతర్పణతో పాటు ఉదయం అల్పాహారాన్ని అందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంఎల్‌ఏ ప్రోత్సాహం

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తి ఆర్‌పిబియస్‌జడ్‌పి బాలుర పాఠశాలలో చదువుతూ అత్యధిక మార్కులతో పాఠశాల పేరుప్రతిష్టలను ఇనుమడింపజేసి తల్లిదండ్రుల ఆశలకు దీపంగా నిలిచిన విద్యార్థులకు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యక్తిగత ప్రోత్సాహాన్ని అందించారు. గురువారం పాఠశాలలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరైన ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావ్యవస్తను సరికొత్త తరహాలో నడుపుతున్న యువనాయకుడు నారాలోకేష్ సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి దిద్దుటకు ప్రణాళికా బద్దంగా అమలుచేస్తున్నారన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి ఎంఎల్‌ఏ వ్యక్తిగత సహాయంగా రూ.20వేలు అందించారు. స్కూట్, ఎన్‌సిసి విద్యార్థులతో పాటు విద్యార్థులతో ఫ్లేక్సీలు దిగారు.ఈ కార్యక్రమాల్లో ఎంఇఓ భువనేశ్వరి,పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కనపర్తి ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమావేశం

తొట్టంబేడు,జూలై 10 ప్రభాతవార్త

విద్యార్థులను తీర్చి దిద్దే ఉపాధ్యాయుల జీవితాలు ధన్యమని రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దకనపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపౌర్ణమి సందర్భగా ఉపాధ్యాయులకు సత్కరించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా వచ్చిన కోలా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో గురువుకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. పూర్వ కాలం గురుకులాలు ఉండేవన్నారు. అక్కడ క్రమశిక్షణతోకూడిన విద్యను సంప్రదాయాలను సంస్కృతికి ప్రాధాన్యత ఇచ్చే వారన్నారన్నారు. అయితే నేడు విద్యావ్యవస్థలో సమూల మార్పులు వచ్చాయన్నారు. ప్రభుత్వాలు కూడా విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. చదువుల బరువులను తగ్గించుటకు కృషి చేస్తున్నారన్నారు.పాఠశాల ఉపాధ్యాయుల్ని సత్కరించారు.కోలా ఆనంద్‌తోపాటు సిఐ తిమ్మయ్య పాల్గొన్నారు. ఈ సభలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సాయి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో పూజలు

తొట్టంబేడు,జూలై 10 ప్రభాతవార్త

మండలంలోని ఎల్‌పిసి కాలనీలో వెలసిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా విశేష సంఖ్యలో కార్యక్రమాలను నిర్వహించారు.భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. ఉదయం పారాయణం ప్రారంభించారు. బాబా ఆలయానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. షిరిడి సాయి ఆలయంలో నిర్వహించే పూజల్లా ఇక్కడ నిర్వహించారు. బాబా విగ్రహానికి విశేష అలంకారాలు నిర్వహించారు.గురుపౌర్ణమి సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి బాబాను దర్శించుకున్నారు. పూజలు జరుపుకున్నారు.ఆమెతో పాటు పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు,సుమతి,మల్లీశ్వరి, కన్నల ప్రతాప్‌రెడ్డి, బాలాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యత విద్య

రామచంద్రాపురం, జూలై 10 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడానికే ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గురువారం మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెండో విడత మోగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లిదండ్రులను భాగస్వామ్యులు సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు ఎం. తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేశువులు నాయుడు, పీఎస్ఎస్ ఛైర్మన్ సి. జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, బాదూరు ధనంజయులు, ఎంఈవో మార్కేండేయనాయుడు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఎస్. సునీత హరి, శేఖర్ నాయుడు, లెక్కల దినేష్ చౌదరి, సురేంద్ర నాయుడు, మహేష్ నాయుడు, ఆర్. గిరి నాయుడు, సర్వశిక్ష అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సుధాకర్ నాయుడు, జయవేలు, ప్రధానోపాధ్యాయురాలు సృజన కుమారి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిట్టిబాబు మృతి పార్టీకి తీరనిలోటు

రామచంద్రాపురం, జూలై 10 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ కార్యకర్త తయ్యూరు చిట్టిబాబు మృతి పార్టీకి తీరనిలోటని ఎంఎల్‌ఏ పులివర్తి నాని అన్నారు. గురువారం పరమాలలో చిట్టిబాబు కర్మక్రియలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ చిట్టిబాబు కుటుంబాన్ని పసార్టీ తరపున అన్నివిధాలుగా ఆదుకుంటామని అన్నారు. చిట్టిబాబు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తానికొండ కేశవులు నాయుడు, కోరా హరిప్రసాద్, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, లెక్కల దినేష్, తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం

కేవీబీ పురం, జూలై 10 ప్రభాతవార్త: కేవీబీ పురం ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు తమ పిల్లల విద్యా పురోగతిపై అవగాహన కల్పించడమే గాక విద్యా వ్యవస్థలో వారి పాత్రను ప్రోత్సహిస్తూ బహుమతులు పంపిణీ చేశారు. సమావేశంలో తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, రాష్ట్ర బీసీసెల్ ప్రధాన కార్యదర్శి, కేవీబీ పురం మండల క్లస్టర్ ఇన్‌చార్జి మునస్వామియాదవ్, తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షుడు, కేవీబీ పురం మండల క్లస్టర్ అధ్యక్షుడు గోపినాథ్‌రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు పద్మనాభరాజు, పిచ్చాటూరు మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, కేవీబీ పురం మండల నాయకులు, రాష్ట్రనాయకులు పార్లమెంట్‌నాయకులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ఆయకట్టు చైర్మన్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, టీడీపీ సీనియర్ నాయకులు,బూత్‌ఇన్‌చార్జిలు,నియోజకవర్గనాయకులు,కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశం

కేవీబీ పురం, జూలై 10 ప్రభాతవార్త: కేవీబీ పురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో-2 రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విచ్చేసిన తల్లిదండ్రులు, దాతలు, గ్రామ పెద్దలు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ప్రగతికి సూచనలు చేశారు. విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు తల్లికి వందనం అనే కార్యక్రమం మీద వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సమావేశంలో విద్యా కమిటీ చైర్మన్ చంద్రబాబు, మాజీ సర్పంచ్ భారతి చెంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునికృష్ణ, టీడీపీ సీనియర్ నాయకుడు శివరావు, పరందామిరెడ్డి, రంగస్వామి, మేరీ, బంగారయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సుకుటుంబ సపరివార సమేతంగా ది 100

తిరుపతి హెల్త్, జూలై 10 ప్రభాతవార్త : తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో గురువారం జనసేన నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మొగిలిరేకులు టీవీ సీరియల్‌లో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో, హీరోగా పరిచయం అయిన ఆర్‌కె సాగర్ అలియాస్ ఆర్ కె నాయుడు హీరోగా చిత్రం నేడు విడుదల కానుంది.చిత్రం ది 100 కేఆర్‌ఐఏ ఫిల్మి కార్పొరేషన్, ధమ్మా ప్రొడెక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దర్శకత్వం రాఘవ్ ఓంకార్ శశిధర్, నిర్మాతలుగా రమేష్ కరుటూరి, వెంకీ పుషాడపు, సంగీతం హర్షవర్ధన్ రామేశ్వర్ వహిస్తున్నారు. జనసేన నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ హీరో ఆర్‌కె సాగర్ తనకు చాలా మంచి మిత్రుడు అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అందరివాడు ఆర్‌కె నాయుడు అని కొనియాడారు. సినీ నటుడు శాంబోల హరినాథ్ మాట్లాడుతూ ఏపీ డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతులు మీదుగా ట్రైలర్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. చిన్న సినిమాలను ప్రోత్సహించడం చిత్ర పరిశ్రమకు మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్‌తో పాటు సినీ నటులు వేణుగోపాల్ రాజు (బావ బామ్మర్ది ఫేమ్) శాంబోల హరినాథ్ వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు బాసికర్ల రఘు, గుండాల వేణు, సురేష్, శాంతి, సుమతి, తదితరులు పాల్గొన్నారు

షిరిడిగా మారిన రేణిగుంట....

రేణిగుంట జూలై 10 ప్రభాతవార్త

గురు పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రేణిగుంట పట్టణం మరో షిరిడిగా మారింది. పట్టణం నందలి జిఎం వీధిలోని షిరిడి సాయిబాబా మందిరం నందు గురు పూర్ణిమ పర్వదిన వేడుకలు షిరిడి సాయి సేవా సమితి ఘనంగా నిర్వహించారు. అన్ని హారతులు, పూజ పద్ధతులు, పల్లకి సేవ, స్వామి వారి ఊరేగింపు, భజనలు మక్కికి మక్కి షిరిడీలో జరిగినట్లు జరిగాయి. సాయిరాం నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది. ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి అఖండ నామంతో భక్తులు ఆలపించిన భజన గీతం అందరిని తన్మయ పరిచింది. భక్తులకు శ్రీధర్ సాయి దంపతులు, షిరిడి సాయి సేవాసమితి సభ్యులు హరగోపాల్ సాయి, పద్మనాభం సాయి, రామ్మోహన్ సాయి, తదితరులు సాయి భక్తులకు భోజనాన్ని వడ్డించారు. ఉదయం కాగడ హారతితో ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి సేజ్ హారతితో ముగిశాయి.

యువత వేణును ఆదర్శంగా తీసుకోవాలి.... కోలా

రేణిగుంట జూలై 10 ప్రభాతవార్త ముదిరాజ్ సంఘం, బిజెపి యువ నాయకులు కుర్ర కాలువకు చెందిన వేణు ముదిరాజును యువకులు ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్ అన్నారు. వేణు ముదిరాజ్ జన్మదిన వేడుకలు రేణిగుంట మండలంలోని వివిధ ప్రాంతాల్లో గురువారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. రేణిగుంట విమానాశ్రయం వెళ్లే మార్గంలోని అక్షయ క్షేత్రం నందు ప్రత్యేక ప్రతిభావంతులకు వేణు అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం రేణిగుంట బస్టాండ్ సర్కిల్ వద్ద పేదలకు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కోలా ఆనంద్ కుమార్ వేణును ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేణు కోలా ఆనంద్ కుమార్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కోలా సమక్షంలో వేణు భారీ కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమాలలో బిజెపి మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ రెడ్డి, మండల బిజెపి ఉపాధ్యక్షుడు రాజా రాయల్, రేణిగుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు నరేష్ రాయల్, మణి, నరేంద్ర, వేణుగోపాల్, అశోక్, బొమ్మి శ్రీకాంత్, పవన్, ప్రేమ్, కోల్కా ఆనంద్ అభిమానులు పాల్గొన్నారు..

ప్రభుత్వ పాఠశాలల్లోని మంచి విద్య లభిస్తుంది

రేణిగుంట జూలై 10 ప్రభాతవార్త రేణిగుంట మండలం విప్పమాను పట్టెడ వేమాపురం సంజీవరెడ్డి కాలనీ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విప్పమాను పట్టెడ సర్పంచి లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను చులకన చేయకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. పట్టభద్రులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు విద్యాబోధన కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో సాధ్యమన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు లంచ్ బాక్సులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ విమల కుమారి, విద్యార్థుల తల్లితండ్రులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంస్కృత వర్సిటీలో చిన్నారులకు ఉచితంగా సంస్కృత బోధన

తిరుపతి విద్య జూలై 10 ప్రభాతవార్త: రాష్ట్రీయ సంస్క్ృత వర్సిటీ లో గత ఏడు సంవత్సరాలుగా చిన్నారులకు సంస్క్ృత భాషను ఉచితంగా బోధించే బాల కేంద్రాలను నడుపుతున్నారు.ఈ సంవత్సరం కూడా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. 5 సంవత్సరం నుండి 15 సంవత్సరాల లోపల వయస్సు కలిగిన పిల్లలు శని ఆదివారాలలో సాయంత్రం 5.30 గంటల నుండి 7.00వరకు జరిగే ఈ తరగతులలో పాల్గొనవచ్చు.ఈ తరగతులు పూర్తిగా ఉచితం.ఈ సదుపాయాన్ని తిరుపతి నగర ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నారు.శని ఆదివారాలలో సాయంత్రం 5.30 గంటలకు విశ్వవిద్యాలయం లోని శ్రీ చెలికాని అన్నారావు భవనంలో ఉన్న సంస్క్ృత సంవర్ధన కేంద్రంలో దరఖాస్తు పత్రాలను నింపి పిల్లల పేర్లను నమోదు చేసుకోవాలి.పిల్లల ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ అవసరం. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా సంస్క్ృత సంవర్ధనకేంద్ర డైరెక్టర్ డా.సోమాశి సీతారామశర్మ పత్రికా ప్రకటనద్వారా తెలియపరిచారు.వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు.8367476975. 9441316319.

మహిళా హాస్టల్‌ను తనిఖీ చేసిన జడ్జి

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తిలోని ఎన్‌టిఆర్‌నగర్‌లో ఇటీవల కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థినుల పరిస్థితిపై గురువారం 12వ అదనపు జిల్లాజడ్జి శ్రీనివాస్‌నాయక్ తన సిబ్బందితో కలసి పరిశీలించారు.ఈ హస్టల్‌లో ఉప్మాలో జెర్రి పడటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విద్యార్థులకు వడ్డించే సమయంలో అయాని చూడలేదా? అని జడ్జి ప్రశ్నించారు. హాస్టల్‌లోని స్టోర్‌రూం, వంటశాల, పరిసర ప్రాంతాల్లోని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ నిర్వాహకులకు సూచనలు చేస్తూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్య విద్యాసంస్థలచే గురుదక్షిణామూర్తికి హారతి పళ్ళెములు

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వ రునికి గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. విజయవాడ శ్రీ చైతన్య విద్యాసంస్థలు రూ. 4.10లక్షల విలువ గల వెండి ఉరువులను అందించారు. విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ బొప్పన ఝాన్సి లక్ష్మీబాయి, డైరెక్టర్ సీమలు కుటుంబ సభ్యులతో శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. తరువాత గురు దక్షిణామూర్తి ప్రత్యేకాభిషేకాల్లో పాల్గొన్న వారు తాము వెండి హారతి పళ్ళెములు సెట్ ఇవ్వనున్నట్లు వివరించారు. వాటిని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికి ఆయన ఛాంబర్‌లో అందించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ తో పాటు డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓ మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్

పాకాల, జులై 10, ప్రభాతవార్త పాకాల మండలంలోని 69 ప్రభుత్వ పాఠశాలలు, రెండు జూనియర్ కళాశాలలు, 7 ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగిందని పాకాల మండల విద్యాశాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన గురువారం మండలంలోని దామల చెరువు, మొగరాల, ఓబుల శెట్టి వారి పల్లి ఉన్నత పాఠశాలలు, పాకాల యన్.వి.యన్., రవణయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు తరచుగా వచ్చి తమ పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమతమ్మ మాట్లాడుతూ విద్యార్థులను ప్రతి రోజూ నిలపకుండా పాఠశాలకు పంపాలని పేర్కొన్నారు. ఆడవాళ్లకు ముగ్గుల పోటీలు,మగవారికి మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

12న అప్పలాయగుంటలో పుష్పయాగం

వడమాలపేట, జూలై 10 ప్రభాతవార్త: అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జూలై 12వ తేదీ శనివారం పుష్పయాగం జరుగుతుందని ఆలయ అధికారి శివకుమార్ తెలిపారు. ఇందు కోసం శుక్రవారం రాత్రి 7.30 నుంచి 8 గంటల మధ్య అంకురార్పణ నిర్వహిస్తారని తెలిపారు. ఏడాదిలో స్వామివారికి జరిగే ఉత్సవాల్లో ఏవైనా లోపాలు జరుగుంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు శ్రీదేవిభూదేవి సమేత శ్రీవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పుష్పయాగం కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఇందులో పలు రకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. ఆ తరువాత తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. పుష్పయాగానికి పూలు సమర్పించాలనుకునే భక్తులు శనివారం ఆలయం వద్ద అందజేయాలని ఆయన తెలిపారు.

పిల్లల్లో దృఢత్వం పెంపునకు కృషి చేయాలి

గూడూరు డివిజన్

కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాలు

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట, జులై 10 ప్రభాతవార్త : రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల హైస్కూల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆమె మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలను నెలకొల్పాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్, టీచర్స్ ఈవెంట్లను ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు జడ్.శివప్రసాద్, ఎంఇఓ కాపులూరు శ్రీనివాసులురెడ్డి, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చిట్టేటి పెరుమాళ్లు, మాధవనాయుడు, అలవల శ్రీనివాసులు, ఎజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలు పరిష్కారమే లక్ష్యం

వెంకటగిరి, జూలై 10 ప్రభాతవార్త : వినియోగదారుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు సంస్థ చైర్ పర్సన్, రిటైర్డ్ జడ్జి అయినటువంటి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక పాల కేంద్రం వద్దనున్న సబ్ డివిజన్ కార్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా ఆర్థిక సభ్యులు జి.మధుసూదన్ మాట్లాడుతూ వినియోగదారుల దీర్ఘకాలిక ఫిర్యాదులు పరిష్కారానికి రాతపూర్వకంగా ఫిర్యాదుదారులు ఫిర్యాదు చేస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఈ ఈ వై శ్రీనివాసులు, వెంకటగిరి డిఈఈ ముని రవిచంద్ర, ఏఈలు అశోక్‌రెడ్డి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆలోచించుకుని రాజకీయాల్లోకి రావాలి!

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట, జులై 10 ప్రభాతవార్త : ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఆలోచించుకుని రాజకీయాల్లోకి రావాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు ఉంటాయని, వాటన్నింటినీ తట్టుకోగలిగితేనే మహిళలు రాజకీయాల్లోకి రావచ్చని అన్నారు. కానీ మహిళలను రాజకీయాల్లోకి రావద్దని తాను అనడం లేదని, అన్నింటినీ తట్టుకుంటేనే రాజకీయాల్లోకి రావాలన్నదే తన అభిప్రాయ మన్నారు. నెల్లూరులో మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చాలా దారుణమన్నారు. ఇంతవరకు దాడి చేసిన వారిపై కేసులు పెట్టకపోగా, ప్రశాంతిరెడ్డి ఫిర్యాదు మేరకు ప్రసన్న కుమార్‌రెడ్డిపై కేసు పెట్టారని, ఇది రెడ్‌బుక్ రాజ్యాంగంలాగా ఉందని ఆయన అన్నారు. నెలవల విజయశ్రీ మహిళలను కించపరిస్తే ఎందుకు ఖండించలేదని తనను ప్రశ్నించారు. ఎంపిపి అనిల్ కుమార్‌రెడ్డి, చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మీజూరు రామకృష్ణారెడ్డి, అయితా శ్రీధర్, కృపాకర్‌రెడ్డి, ఎం.సురేష్, తుపాకుల ప్రసాద్, ఆబాక రమేష్‌రెడ్డి, కాకి శ్రీరామమూర్తి, అలవల సురేష్, రవిరెడ్డి, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా పభుత్వ పాఠశాలలు : కలెక్టర్

వెంకటగిరి, జూలై 10 ప్రభాతవార్త: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. వెంకటగిరిలోని ఏపీ మోడల్ స్కూల్లో పేరెంట్ టీచర్స్ సమావేశంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుక్స్, యూనిఫార్మ్స్, షూస్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి లేని బోధన అందించాలని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, స్నేహితులతో కలిసి తిరగడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు. పిల్లలు ఇష్టానుసారంగా చదివించాలని తెలిపారు. పదో తరగతి తర్వాత ఎంపీసీ బైపీసీ కాకుండా అనేక రకమైన గొలుసులు ఉన్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ పాఠశాలలను బాగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో కెవిఎన్ కుమార్, ఏపీసి గౌరీ శంకర్, సీఎంఓ సురేష్, ఎంపీపీ తనుజరెడ్డి, ప్రిన్సిపాల్ తులసి జ్యోతి, విద్యా కమిటీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, తహశీల్దార్ నరసింహారావు, ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓలకు శిక్షణ : తహశీల్దార్

వాకాడు, జూలై 10 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో గురువారం తాసిల్దార్ రామయ్య ఆధ్వర్యంలో బిఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామయ్య మాట్లాడుతూ ఎలక్షన్ కార్యక్రమం గురించి తెలియజేస్తూ గూడూరు పంచాయతీ అధికారి ఉదయ్‌శేఖర్ ఢిల్లీకి వెళ్లి ఎలక్షన్‌పై ట్రైనింగ్ తీసుకుని వచ్చారని పూర్తిస్థాయిలో బిఎల్వోలకు తగు సూచనలు సలహాలు అందజేస్తారని తెలిపారు. అనంతరం బిఎల్ఓ లకు రాత పరీక్ష పెట్టి రాత పరీక్షలో పాస్ అయిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. బిఎల్వోలు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

వాకాడు, జూలై 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని గంగన్న పాలెం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. విశేష హోమములు, పూర్ణాహుతి తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమములు వైభవంగా భక్తుల భగవన్నామ స్మరణల మధ్య జరిగాయి.

జీరో బ్యాలెన్స్ చేయండి : ఎంపీడీవో

పెళ్లకూరు జూలై 10 ప్రభాతవార్త : మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాడు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు సెక్రటరీలు వీఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రమీలరాణి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని, మీ గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలన్నారు. పంచాయితీ నిధులను సద్వినియోగం చేసుకొని జీరో బ్యాలెన్స్ చేయాలని సూచించారు. డాక్టర్ జితేంద్ర మాట్లాడుతూ కలవకూరు సబ్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది అందరూ మహిళలు కావడంతో అక్కడ నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రిస్కిల్లా ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

బాలాయపల్లి, జూలై 10 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో భాగంగా బాలాయపల్లి మండలం వెంగమాంపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, జెడ్పి పాఠాశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. పాఠశాలల బలోపేతానికి, వికాసానికి, పరిష్కార దిక్సూచిగా నిలిచేందుకు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిగా ఈ టీచర్స్ డే ఉపయోగపడుతుందని ఎస్సై కామినేని గోపి అన్నారు. ప్రజా ప్రతినిధులు పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ కరుణ కుమారి కోరారు. ఎస్సై కామినేని మాట్లాడుతూ తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఈ స్థాయికి వచ్చాను అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ బి.వెంకట సుబ్బయ్య, మాజీ ఏ.ఎం.సి.చెర్మన్ సిసి నాయుడు, అధ్యాపకులు మునేంద్ర, మల్లేశ్వరి, విజయమ్మ, సుబ్రహ్మణ్యం, శ్రీలక్ష్మి, వైద్యాధికారి డా.వెంకటరెడ్డి, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

చదువులో విద్యార్థులు రానించాలి

వాకాడు, జూలై 10 ప్రభాతవార్త: విద్యార్థులకు సౌకర్యాలు, వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని చదువులో రానించాలని టీడీపీ నాయకులు సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండలం లోని వాకాడు లో వున్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఎస్ఏఎల్ సి ఉన్నత ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేక పేరెంట్స్ డే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, గూగుల్ పాఠశాల ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్, తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, మనలోని ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన పీడీ

కోట, జులై 10 ప్రభాతవార్త : ఎస్టీ గురుకుల పాఠశాలల పీడీ మల్లికార్జునరెడ్డి గురువారం కోట మండలం చిట్టేడులోని ఎస్టీ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదువుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ రజనీకుమారి ఉన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర : ఎంపీడీవో

బాలాయపల్లి, జూలై 10 ప్రభాతవార్త : పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్ కీలకపాత్ర అని ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లతో శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో డి.జె వినిల్ కుమార్ ప్రారంభించి పలు సూచనలను చేసారు. పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ కీలక పాత్ర అని అన్నారు. పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని కోరారు. బాలాయపల్లి వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో పంచాయతీ కార్య దర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లతో ఎంపీడీవో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రాజు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ట్రైనర్లు పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్2.0 విజయవంతం : ఎంఇఓ

పెళ్లకూరు, జూలై 10 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెళ్లకూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ 2.0ను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మొట్టమొదటగా పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం రూపొందించిన హోలీస్టిక్ కార్డులు ఇవ్వడం జరిగినది. తరువాత ఆరోగ్య కార్డ్స్ ద్వారా పిల్లల ఆరోగ్య అభివృద్ధి గురించి తెలియజేశారు. మండల ఎంపీపీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బడి దేవాలయం లాంటిదన్నారు. తహశీల్దార్ శ్రీహరి బాబు మాట్లాడుతూ తల్లికి వందనం పేద విద్యార్థులకు ఓ వరం అని తెలియజేశారు. డ్రగ్స్ నిరోధకం పైన, సైబర్ నేరాల పైన , రక్షణ పొందడంలోనూ తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలియజేశారు.

అవార్డు రావడం దేశానికి గర్వకారణం : కలెక్టర్

వెంకటగిరి, జూలై 10 ప్రభాతవార్త : చేనేత కళాకారులు లక్క శ్రీనివాసులకు సొంత కబీర్ అవార్డు రావడం దేశానికే గర్వకారణమని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. వెంకటగిరి పట్టణం బేవర్స్ కాలనీకి చెందిన లక్క శ్రీనివాసులను కలెక్టర్, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలుగు గంగ అతిథి గృహంలో సత్కరించారు. చేనేత జౌళిశాఖలో అత్యున్నతమైన పురస్కారాలకు దేశంలో ఇద్దరిని ఎంపిక చేయగా అందులో వెంకటగిరి వాసి శ్రీనివాసులకు అవార్డు రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. దేశంలో ఎవరూ తయారు చేయని విధంగా శ్రీనివాసులు సాంప్రదాయబద్ధంగా చీరను నేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనుజారెడ్డి, తహశీల్దార్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు : ఎస్సై

బాలాయపల్లి, జూలై 10 ప్రభాతవార్త: నిషేధ వస్తువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై కామినేని గోపి హెచ్చరించారు. మండలం వెంగమాంబ పురం, బాలాయపల్లి గ్రామాలలో కళాశాల, పాఠశాలలకు సమీపంలో ఉన్న దుకాణాలను ఎస్సై కామినేని గోపి ఆకస్మిక తనిఖీ చేసారు. పొగాకు, సిగరెట్స్, గుట్కా వంటి పొగాకు నిషేధిత ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై గోపి హెచ్చరించారు. భాగంగా వెంగమాంబపురం, బాలాయపల్లి గ్రామాలలో కళాశాల, పాఠశాలలకు సమీపంలో ఉన్న దుకాణాలను ఎస్సై కామినేని గోపి ఆకస్మిక తనిఖీ చేసారు. ఎస్సై వెంట మహిళా పోలీసు సిబ్బంది, సర్పంచి వెంకటసుబ్బయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ సీసీ నాయుడు ఉన్నారు.

గురు పౌర్ణమి వేడుకల్లో శ్రీ రాజమాత దేవి

పెళ్లకూరు జూలై 10 ప్రభాత వార్త : మండలంలోని చిల్లకూరు వడ్డీపాలెం నందు శ్రీచండికా పరమేశ్వరి ఆలయం నందు జరిగిన గురుపౌర్ణిమ వేడుకల్లో శ్రీ సద్గురు శ్రీ రాజ మాతదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న శ్రీ రాజమాత దేవి స్కూల్ నందు జరిగిన మెగా పేరెంట్స్ 2.0 ఈవెంట్ నందు పాల్గొని విద్యార్థులందరికీ ఆశీర్వాదం అందజేశారు. అక్కడికి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులకు పరమేశ్వరి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

వ్యసనాలకు పిల్లలను దూరంగా ఉంచండి : సీఐ

దొరవారి సత్రం, జులై 10 ప్రభాతవార్త : డివి సత్రం మండల పరిధిలోని గ్రామ అన్ని స్కూళ్లలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల మీటింగ్‌ను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. అక్కరపాక పోలిరెడ్డి పాలెం తల్లంపాడు సింగనాలతోరు వంటి గ్రామాల్లో ఒక పండగ వాతావరణం తీసుకొచ్చారు. మండల పరిధిలోని మోడల్ మామిళ్ళపాడు మోడల్ స్కూల్ గురువారం మెగా ఉపాధ్యాయ మరియు తల్లిదండ్రు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నాయుడు పేట సిఐ సంగమేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమలత ఎస్సై అజయ్ కుమార్ పాల్గొన్నారు.

కళాశాలకు ఆర్వో ప్లాంట్ వితరణ

వెంకటగిరి, జూలై 10 ప్రభావతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆర్వో ప్లాంట్‌ను విసరణగా ఇస్తానని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కొనుగోటి సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిటిఎం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు మినరల్ వాటర్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్నట్లు అధ్యాపకులు రవీందర్ బాబు ఆయనను కోరడంతో వెంటనే ఇస్తానని తెలిపారు. జూనియర్ కళాశాల వెంకటగిరిలో ఈ రోజు జి.రవికుమార్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన మెగా సమావేశం జరిగింది. ముఖ్య అతిథులు పునుగోటి సుబ్రమణ్యం వారి సోదరుడు పునుగోటి విశ్వనాథ్ గారు, విట్నెస్ అతిథి జోరుపల్లి వెంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు రవీంద్రబాబు, రాంగోపాల్, వెంకటరావు, కేశవకుమార్ అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకాశీవిశ్వనాథస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు

శ్రీకాళహస్తి,జూలై 10 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయం భిక్షాలగోపురం ప్రక్కన వెలసియున్న శ్రీ కాశీవిశ్వనాథస్వామికి ఇప్పుడు ప్రతిరోజు ప్రత్యేక అభిషేకాలు, పూజాధికాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజురోజుకి భక్తుల తాకిడి ఎక్కువగా వుండడాన్ని గమనించిన ఇఓ బాపిరెడ్డి శ్రీకాశీవిశ్వనాథ స్వామికి ప్రతిరోజు అభిషేకాని, పూజలకు కావలసిన దిట్టం కేటాయించడం జరిగింది. దీంలో ఇక్కడ అర్చక స్వాములు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పాలాభిషేకం, పులిహోర నైవేద్యం పెట్టి, స్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు వితరణ చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ ఆలయాలు ప్రస్తుతం భక్తులతో కిటకిటలాడడంతో వీటిపై ఇఓ దృష్టి పెట్టడం మంచి పరిణామం అనవచ్చు.

గ్రామాల అభివృద్ధి... రైతు సంక్షేమమే కూటమి లక్ష్యం

తొట్టంబేడు,జూలై 10 ప్రభాతవార్త : గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతూ రైతు సంక్షేమమే కూటమి లక్ష్యంగా పని చేస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కారాకొల్లు,కంచనపల్లి గ్రామాల్లో తొలిఅడుగు కార్యక్రమాల్లో ఎంఎల్ఏ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కారాకొల్లు గ్రామంలో శాసనసభ్యునికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విన్నూత్న కార్యక్రమం తొలి అడుగు అని అభినందించారు శాసనసభ్యుడు మాట్లాడుతూ యువ శాస్త్రవేత్తలకు నిలయంగా కారాకొల్లు ఉందన్నారు. పెద్దగా చదువుకోకున్నా తమ పరిజ్ఞానంతో రాణించారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు, జయచద్రనాయుడు, రామకృష్ణమనాయుడు, వెంకటాచలం, మోహన్,కొన్నలి రమేష్, మునిరత్నం, బాలాజిరెడ్డి, మునిరాజ లెక్కల మురళినాయుడు రామానాయుడు, రాజేంద్ర,సుశేఖర్, చలపతిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి

-పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య

పుత్తూరు, జూలై 10 ప్రభాతవార్త : అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లితండ్రులు సమన్వయంగా ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా పరమేశ్వర మంగళం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లితండ్రుల... ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన ప్రసంగించారు. ప్రైవేటు స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలలే మెరుగ్గా వుంటాయని, అర్హత కలిగిన నిపుణులైన ఉపాధ్యాయులు బోధన చేస్తారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో తమ పిల్లలను చదివించే తల్లితండ్రులు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల జీతభత్యాలకు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు పెడుతోందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దితే ప్రభుత్వం పాఠశాలలపై పెట్టే ఖర్చుకు సార్థకత వుంటుందని తెలిపారు. సమాజంలో మంచి నడవడికతో జీవించడం పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అలవాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. సమావేశంలో పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, స్థానిక టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, పోతుగుంట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకల్లో...ఎంఎల్ఏ, తుడా చైర్మన్

చంద్రగిరి, జూలై 10 ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా గల షిరిడి సాయిబాబా ఆలయాలలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీలక్ష్మీగణపతి దత్తసాయి నాథుల వారి మూలమంత్ర హవణహోమం, జయాది పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన సౌకర్యం కల్పించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు తొండవాడలో సాయంత్రం ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి బాబాకు గ్రామోత్సవం నిర్వహించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఎంఎల్ఏ పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి వేర్వేరు సమయాలలో సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, టిడిపి నాయకుడు, మాజీ జడ్పీటిసి వీరంగారి రమేష్‌రెడ్డి, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లిబాల, కూటమి నాయకులు వారికి సాదర స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

చిత్తూరు రూపురేఖలు మార్చి చూపిస్తాం

- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు

చిత్తూరు, జులై 10 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ హయాంలో చిత్తూరు నగర రూపు రేఖలు పూర్తి స్థాయిలో మార్చి చూపిస్తామని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. జిల్లా కేంద్రం చిత్తూరును అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని వీరు స్పష్టం చేశారు. చిత్తూరు నగరంలో ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా బుధవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు నగరంలోని ఎపిఎస్ఆర్టీసీ, భాస్కరా హోటల్ సమీపంలోని రహదారి విస్తరణకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు విలేకరులతో మాట్లాడుతూ ఏ ప్రాంతం లోనైనా రోడ్లు అభివృద్ధి చెందినపుడే అది ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, టిడిపి నాయకులు కాజూరు బాలాజీ, త్యాగరాజు, యువరాజులునాయుడు, మాజీ కార్పొరేటర్ ఆనంద్‌బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు రూరల్, జూలై 10 ప్రభాత వార్త: మండలంలోని ఉన్నత పాఠశా లలకు కావలసిన మౌలిక సదుపా యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా తల్